గౌరవనీయ ప్రధాన న్యాయమూర్తి శ్రీ తోట్టా తిల్ బిరాధా కృష్ణన్

మరియు

గౌరవనీయులైన న్యాయమూర్తి వి. రామసుబ్రమణియన్ప్రజా ప్రయోజనవ్యాజ్యము.నెం.117/2015

**ఉత్తర్వు (మౌఖిక)** :(గౌరవనీయ ప్రధాన న్యాయమూర్తి శ్రీ తోట్టాతిల్ బి . రాధాకృష్ణన్ చే వెలువరించబడినది)

ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టముగా చెప్పబడిన ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టము, 2014 అమలులోనికి వచ్చుటకు ముందు అప్పటి ప్రభుత్వము వెనుకబడిన వర్గముల సంక్షేమ (సి2) విభాగము ద్వారా తేది . 17-05-2011 నాటి జి .వో, ఎం.ఎమ్.ఎస్. సంఖ్య.9 వివాదాస్పద ఉత్తర్వుగా సూచించబడెను . ఈ రిట్ పిటిషన్ ను ప్రజా ప్రయోజన వ్యాజ్యముగా దాఖలు చేసిరి. దానిలో, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములు అట్టి వివాదాస్పద ఉత్తర్వును అమలు జరుపుట నిరంకుశమైన, వివక్షపురితమైన, రాజ్యాంగ విరుద్ధమైన చర్యగా ప్రకటించాలని కోరిరి .అట్టి ప్రభుత్వ ఉత్తర్వుకు అనుగుణముగా తీసుకొనే చర్యలను రద్దు చేయాలని కోరెను.

2. పిటిషనర్ తరపు న్యాయవాది యొక్కయూ , తెలంగాణ రాష్ట్రము తరపున అడ్వకేట్ జనరల్ యొక్కయూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము యొక్క జనరల్ అడ్మినిస్ట్రేషన్ మరియు బి .సి. సంక్షేమము తరపున ప్రభుత్వ న్యాయవాది యొక్క వాదనలు వింటిమి.

3. 'ఓ.సి.సంక్షేమసంఘము' (రిజిస్ట్రర్ సంఖ్య .1813/2004) క్లుప్తంగా,'సంఘము'- ఈ ప్రజా ప్రయోజన వ్యాజములోని పిటిషనర్ కాగా , ఆ సంఘ అధ్యక్షుడు జి .కరుణాకర రెడ్డి ప్రతినిధిగా నున్నారు . అదే వ్యక్తి , జి .శ్రీనాథ్ యొక్క పవర్ ఆఫ్ అటార్నీ , సి.విష్ణువర్ధన్ తో కలిసి, డబ్ల్యూ.పి. సంఖ్య . 15094/2011ను దాఖలు చేసి , వివాదాస్పద ఉత్తర్వును సవాలు

చేసెను. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము ద్వారా రిట్ పిటిషన్ వ్యాజ్యము జరిగినది. ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన వర్గములు కమిషన్ చట్టము 1993 లోని సెక్షన్ 11 ప్రకారము వెనుకబడిన వర్గముల కమిషన్ తో సంప్రదించి , ప్రభుత్వము ఈ ఉత్తర్వు జారీ చేసెనని డివిజన్ బెంచ్ , న్యాయ నిర్ణయములో తెలిపినది. ఫలితముగా, వివాదాస్పద *ఉత్తర్వు గూర్చిన* చేసిన సవాల్ ను త్రిప్పి వేస్తూ , రిట్ పిటిషన్ సంఖ్య .15094/2011 కొట్టివేయబడెను. ఈ కోర్టు యొక్క నిర్ణయము అంతిమ తీర్పుగా వెలువడినది. ఆ తరువాత, విష్ణువర్ధన్ పిల్ సంఖ్య.119/2014 ను దాఖలు చేసెను విష్ణువర్ధన్ కు డబ్ల్యూ .పి.సంఖ్య.15094/2011 యొక్క ఫలితము తెలుసు. ఎందుకనగా అతడు అట్టి కేసులో పిటిషనర్ నెం .2 అనగా జి .శ్రీనాధ్ కు పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్గా వ్యవహరించెను . డబ్ల్యూ.పి.సంఖ్య.15094/2011లో గల సి .విష్ణువర్ధన్ మరియు పిల్ .నెం.119/2014లో గల సి . సాయి విష్ణువర్ధన్ యొక్క వివరణను సరిపోల్చి చూచినపుడు అతడు ఒకే వ్యక్తి అని కనుగొంటిమి . దానిలో ఎటువంటి వివాదము లేదు. క్రమ పద్ధతిలో క్రొత్త కేసును దాఖలు చేసికొనుటకు అనుమతినిస్తూ , పిల్ నెంబరు.119/2014ను ఉపసంహరిస్తూ, కోర్టు అట్టి దానిని కొట్టివేసెను . ఆ విషయంలో , పిటిషనరు కు మంజూరు చేసినట్టి సెలవు , కేవలము పిటిషనరు అనగా విష్ణువర్ధన్ కు మాత్రమే వర్తిస్తుంది . ఈ కోర్టు యొక్క డబ్ల్యూ . పి.సంఖ్య.15094లో అది తుది తీర్పు ఆయిన్నప్పటికీ , అతడు కేసు దాఖలు చేయుటకు అర్హుడైతే అట్లు దాఖలు చేయవచ్చును . తరువాత ఈ రిట్ పిటిషన్ ను తేది .27-04-2015 నాడు ఈ కోర్టులో దాఖలు చేసిరి . పైన గమనించిన రీతిగా , డబ్ల్యు. పి.సంఖ్య.15094/2011ను సంఘము , అనగా పిటిషనర్ నెంబరు .1 దాఖలు చేసెను . భారత రాజ్యాంగములోని ఆర్టికల్ 226 క్రింద తీర్మానించబడి, డివిజన్ బెంచ్ తేది.30-09-2013 నాటి ఉత్తర్వు ద్వారా కొట్టివేయబడెను.

4. పైన తెల్పిన పరిస్థితిని బట్టి, ప్రస్తుత పిల్ యొక్క స్థిరత్వం గూర్చి అనగా పిల్ .

నెంబరు.117/2015 గూర్చి పిటిషనర్ తరపు న్యాయవాది మాకు వివరించాలని కోరుచున్నాము. గతం డబ్ల్యు.పి.సంఖ్య.15094/2011లో ఇచ్చిన తీర్పు రెస్ జుడి కేటాగా చెప్పబడదనియూ, ఈ పిల్ లో మనవి చేయబడు కారణము దాఖలు చేయబడిన *డబ్ల్యు.పి.సంఖ్య.15094/2011 యొక్క* మూలాధారమునకు భిన్నమైనదని వాదించెను . ఈ వాదనను సమర్థించుకొనుటకు అతడు ఎపి .సి.బిసి. చట్టములో విభాగము 11లోని నిబంధనలు ప్రస్తావిస్తూ , శాసనాత్మక ఆదేశాలను పాటించుటలో విఫలమైతే ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి అట్టి కారణ చర్య పునరా వృతమగునని వాదించెను. ఆయన తెలిపిన ప్రకారము, ప్రతి పది సంవత్సరముల కొకసారి , ఎపిసి.బిసి. చట్టములోని విభాగము 11 యొక్క ఉప విభాగము (1) పరంగా సవరణలు ఉండవలెను . మరియు ఆ చట్టములోని చర్య 11లోని ఉపచర్య (2) పరంగా కమిషన్ ను సంప్రదించుట తప్పని సరిగా చేయవలెను . ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి , ఆరోపించబడిన ఉల్లంఘనను బట్టి , తాజా కారణ చర్యకు దోహదముండునని వాదించెను.

5. పి.ఐ.ఎల్.తో సహ పైన పేర్కొన్న మూడు రిట్ పిటిషన్లు , వివాదాస్పద ఉత్తర్వును సవాలు చేస్తూ , అట్టి ఉత్తర్వును కొట్టివేయాలని , లేక అది చట్ట విరుద్ధమని ప్రకటించాలని కోరుతూ దాఖలు చేయబడ్డాయి . వాటిలో మొదటి కేసు న్యాయ నిర్ణయము చేసిన తరువాత కొట్టివేయబడెను. రెండవ కేసును ఉపసంహరించు కొనిరి .అధికార పరిధిని పదేపదే పరిశీలించడం అనేది కేవలం ఏదైనా చట్టబద్ధమైన విధానము లేదా అభ్యాసం ప్రాతిపదికన మాత్రమే కాకుండా , అధికార పరిధిని అటువంటి విధివిధానాలు ఉల్లంఘించడం వల్ల ప్రజా విధానము ఆధారంగా బలమైన మరియు బాగా స్థిరపడిన సూత్రాలను ఉల్లంఘిస్తుంది .ఈ విధముగా పదే పదే జరిగే ఫిర్యాదులు లేదా పునరావాసాలు న్యాయస్థానం ప్రక్రియను ఉల్లంఘించడమే కాకుండా , న్యాయమునకు ప్రజా విధానమునకు వ్యతిరేకముగా నుండును .

పునర్ ఉద్యమము తప్పని సరిగా 'రెస్ జుడి కేటా 'గా ఉండనక్కర లేదు . అదే అంశాన్ని తిరిగి లేవనెత్తడానికి ప్రయత్నిస్తే , అది కోర్టు వారి సమయమును ప్రజా సమయమును పూర్తిగా దుర్వినియోగ *పరచును* . కాబట్టి కోర్టులకు వాటిని అరికట్టే అధికారము కలదు . న్యాయస్థానాలు తన యంత్రాంగాన్ని తప్పుడు రీతిలో ఉపయోగించకుండా నిరోధించడాన్ని ప్రయత్నించాలి.న్యాయస్థానాలు తన యంత్రాంగాన్ని తప్పుడు రీతిలో ఉపయోగించకుండా నిరోధించడాన్ని ప్రయత్నించాలి , తగిన రీతిగా , అటువంటి ప్రయోజనాల కొరకు , అట్టి కేసులలో యంత్రాంగాన్ని ఉపయోగించకుండా నిరోధించాలి . ఒకవేళ ఒక వ్యక్తి తన కేసును ఒక విధముగా దాఖలు చేసిన తర్వాత తిరిగి అదే అంశముపై కేసును దాఖలు చేసి , అది వేరే కారణ చర్యపై న్యాయస్థానములో దాఖలు చేసినట్లుగా చెప్పుట తగదు . అటువంటి పరిస్థితులలో దానిని రెస్ జుడికేటా సిద్ధాంతముగా చెప్పవచ్చును . లేక అట్టి పునర్ వివాదములు కోర్టు యొక్క ప్రక్రియను దుర్వినియోగముగా పరిణమించునని , కొట్టివేయబడును.'ఎస్టోపెల్' సిద్ధాంతము ద్వారా పిటిషనన్ ను ప్రభావితము చేయవలసిన అవసరము లేనప్పటికీ,తదుపరి చర్య కోర్టు ప్రక్రియను దుర్వినియోగ పరచినందుకు కొట్టివేసే అవకాశము కలదు. ఎందుకనగా, కక్షిదారుడు తీర్మానించబడిన కేసులోని వివాదాంశము పై పునర్వివాదము తీసుకు వస్తే , రెడ్ జుడికేటా , నియమము లేక ఎస్టోపెల్ ను ఉపయోగించే అవసరము మొత్తము నాలుగు విషయాలకు వర్తించక పోవచ్చును . దీనికి మద్దతుగా కె.కె.మోడీ వర్సెస్ – కె.ఎన్. మోడీ1,గ్రీన్ హోల్డ్ వర్సెస్ మల్లార్ద్ 2 మరియు మెక్లెకెన్నీ *వర్సెస్ చీఫ్*కానిస్టేబుల్ ఆఫ్ వెస్ట్ మిడ్ లాండ్స్ పోలీసు ఫోర్స్ 3 కేసులను ఉటంకించెను . న్యాయవ్యవస్థ తీర్పుల నొసగు సంస్థలైన కోర్టుల ద్వారా సమర్ధవంతముగా పనిచేయుటకు వివిధ రకాల వ్యాజ్యాలు వేసి , అడ్డంకిగా ఉండరాదు . ఆ విధముగా ఒకే అంశానికి చెందిన వ్యాజ్యములు పదే పదే *వేయుటను నిరోధించవలెను .ఒకే*అంశానికి చెందిన పదే పదే దాఖలయ్యే రిట్ పిటిషన్లు ప్రమాద భరితము , ఫిల్ గా అంచనా వేయబడిన పిటిషన్లు కూడా

విస్తారమైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాలుగా మారుచున్నవి అటువంటి పిటిషన్లు ప్రజా ప్రయోజన వ్యాజ్యాల యొక్క ఉద్దేశమునకు వ్యతిరేకముగా నున్నవి.

**[1] (1998) 3 ఎస్ సి సి 573**

[2] (1947) 2 ఆల్ ఈ ఆర్ 255

[3] (1980) 2 ఆల్ ఈ ఆర్ 227

2. రెస్ జుడికేటా సిద్ధాంతాన్ని నొక్కి చెప్పే న్యాయశాస్త్రం యొక్క ప్రాధమిక సూత్రాలు *సివిల్ ప్రొసీజర్* కోడ్ 1908లోని సెక్షన్ 11 కు మాత్రమే పరిమితం కాలేదు . అవి ఆ నిబంధనతో సమానమైన మరియు సమకాలీనంగా వాడుకలో గల సూత్రాల రూపంలో ఉద్భగించును , తద్వారా ఒకే సమస్యలపై పునరా వృతమగు వివాదాలను తొలగించి ప్రజా విధానమును అమలు పరచును . సి.పి.సి.లోని ఆర్డర్ -2 రూల్-2లో పొందుపరచిన ప్రజా విధానము కూడా ఇలాగే ఉన్నది . న్యాయ నిర్ణేతలు సి .పి.సి. ప్రకారము విధిగా పాటించవలసిన సూత్రములు న్యాయబద్ధమైన విధానాలను ఏ మాత్రము వదిలిపెట్టకుండా పాటించవలెను . ప్రజా విధానము ప్రాతిపదికగా గల న్యాయ , సిద్ధాంతాలు, మరియు ప్రాధమిక సూత్రములను రిట్ విషయాలకు కూడా వర్తింపచేయవలెను . దాని వలన కోర్టు ప్రక్రియను దుర్వినియోగము చేయకుండా న్యాయమును అక్రమ పద్ధతిలో అమలు చేయకుండా అరికట్టవలెను . అట్టి సిపిసి ఆధారముగా గల విధానాలు , నియమాలు వ్యవహారిక జ్ఞానముతో పరోక్షంగా న్యాయనిర్ణయ విధానమును క్రమబద్ధీకరించుట , నియంత్రించుట అనే చర్యలకు మార్గనిర్దేశము చేయవలెను . అంతే గాని , వేరు వేరు విధాలుగా పదే పదే వ్యాజ్యమును దాఖలు చేసి, ఫలితము కోరుకొనుటను న్యాయసంస్థలు అనుమతించరాదు.

7. ఈ కోర్టు వారు తేది.30-09-2013 నాడు డబ్ల్యు.పి. సంఖ్య.15094/2011లో జారీ చేసిన ఉత్తర్వు రూఢిగా తెలియజేయునదేమనగా , అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు వెనుకబడిన వర్గముల కమిషన్ తో సంప్రదించి ఈ వివాదాస్పద ఉత్తర్వును జారీ చేసిరని సంతృప్తి చెందిరి.అట్టి సంప్రదింపులు ఎపి .సి.బిసి. చట్టములోని సెక్షన్ 11లో పొందుపర్చిన శాసనాత్మక ఆజ్ఞాలనుసరించి ఉన్నది . పునర్వ్యవస్థికరణ చట్టము అమలులోని రావడానికి ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒకే ప్రభుత్వ ఉత్తర్వు వర్తింపచేయబడినది . ఈ పిఐఎల్ ను అట్టి ప్రభుత్వ ఉత్తర్వును సవాలు చేస్తూ దాఖలు చేసిరి . కోర్టు వారి పరిశీలనలో డబ్ల్యు .పి. సంఖ్య. 15094/2011 లో మందు జారీ చేసిన తీర్పు తుది తీర్పుగా పరిగణించిరి . కావున వేరే కారణ చర్యగా ఈ (పిల్) ప్రజాప్రయోజన వ్యాజ్యమును అంగీకరించబడదు . 2011 యొక్క డబ్ల్యు . పి. నంబర్ 15094లో పిటిషనర్ ప్రాసిక్యూట్ చేసిన దాని నుండి స్వతంత్రంగా పరిగణించటానికి మరియు చర్య యొక్క కారణంగా పరిగణించటానికి అర్హత కలిగిన వేరు చేయదగిన మరియు వేరు చేయదగిన వాస్తవాలు ఉన్నాయని పిటిషనర్ వాదించడానికి మాకు ఎటువంటి కారణం కనిపించడం లేదు.ఈ సందర్భముగా పిటిషనర్ విజ్ఞప్తిని మేము తిరస్కరిస్తున్నాము.

8. పైన పేర్కొన్న దానిని పరిగణించకపోయిననూ, పిటిషనర్ సంఘము ముందుగా దాఖలు చేసిన డబ్ల్యు .పి.ల గూర్చి కనీసము డబ్ల్యు .పి.15094/2011లో పిటిషనర్ సంఘము కక్షిదారుడన్న విషయమును తెలియజేయ లేదనుట వాస్తవము . భౌతిక వాస్తవాలను ఈ కేసులో అణచివేయుట యాదృచ్ఛికముగా జరిగిన లోపముగా పరిగణించ లేము .ఇది మోసపూరితము. ఇట్టి భౌతిక వాస్తవాలను అణచివేయుట అనునది రాజ్యాంగములోని ఆర్టికల్ 226 ప్రకారము తన అధికార పరిధికి వచ్చే వ్యాజ్యాలను నిరాకరించుటకు ఒక కారణము మాత్రమే కాదు , మరియు అటువంటి వ్యాజ్యాలలో , ఆదర్శప్రాయమైన ఖర్చులను విధించి, కోర్టులను తప్పుదారి పట్టించే కక్షిదారులను అరికట్టవలెను.

9. పైన పేర్కొన్న కారణాల దృష్ట్యా , ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యము ద్వారా కోర్టు ప్రక్రియను స్పష్టమైన దుర్వినియోగము చేసిరని మా అభిప్రాయము . ఫలితంగా, ఈ ప్రజాప్రయోజన వ్యాజ్యము కొట్టివేయబడెను.

11. ఖర్చులను విధించే విషయముపై , పిటిషనర్ తరపు న్యాయవాది , పిటిషనర్ ఒక సంస్థ అని , రాజ్యాంగం పరంగా సమిష్టి కారణాన్ని సమర్ధించే ప్రయత్నము మాత్రమే అని గట్టిగా వాదించెను . దీనిని గమనించగా , పిటిషనర్ తన కౌన్సిల్ ద్వారా ఈ కోర్టు వారి అధికార పరిధిని తగిన కారణము లేకుండా ఉపయోగించుకున్నట్లుగా తెలియుచున్నది . కావున పిటిషనర్ ను ఒక రూపాయి చెల్లించవలెనని ఖర్చుల ఉత్తర్వులను జారీ చేయడమైనది . అట్లు విధించుట వలన ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యము మాత్రము లాక్ , స్టాక్ మరియు బెరెల్ గా తిరస్కరించదగినదని వాస్తవాన్ని సూచించును. అటువంటి ఖర్చులను పిటిషనర్ డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవల అధారిటికీ ఈ ఉత్తర్వు కాపీ అందిన మూడు వారములలోగా పంపవలెను

పిల్ కొట్టివేత కారణంగా , ఈ పిల్ లోని ఇతరత్రా పిటిషన్లు మిగిలి ఉంటే , అవి కూడా కొట్టివేయబడును. ప్రధాన న్యాయమూర్తి తోట్టా తిల్ బి .రాధాకృష్ణన్

**న్యాయమూర్తి వి. రామసుబ్రమణియన్**

**సెప్టెంబర్ 26,2018.**